ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు

స్వీట్లు తినిపించుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఖలీల్‌వాడి, ఆగస్టు 5 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. జిల్లాకేంద్రంలోని గాంధీచౌక్‌లో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్వీట్లు పంచుకుని నృత్యం చేశారు.

తైక్వాండోలో 'విజయ్' విద్యార్థుల ప్రతిభ

ఖలీల్‌వాడి, ఆగస్టు 5 : తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజయ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. తైక్వాండోలో 9వ తరగతి చదువుతున్న జునైరా హుస్సేన్ బ్లాక్‌బెల్ట్, సబ్‌జూనియర్ విభాగంలో 4వ విద్యార్థిని సమృద్ధి కాంస్య పతకం సాధించినట్లు కరస్పాండెంట్ ప్రభా దేవి తెలిపారు. విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకురాలు అమృతలత సోమవారం అభినందించారు.

ఆర్యవైశ్య కార్యవర్గాలను వచ్చేనెల 25లోగా ఎన్నుకోవాలి

ఖలీల్‌వాడి, ఆగస్టు 5 : రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రస్తుత ఆర్యవైశ్య అన్ని మండలాల కార్యవర్గాలను రద్దుచేసినట్లు జిల్లా అధ్యక్షుడు మోటూరి మురళీధర్ గుప్తా తెలిపారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. అన్ని మండలాల్లో సెప్టెంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు నిర్వహించి, కార్యవర్గాల జాబితాను పంపాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ బాధ్యతలను డివిజన్ ఇన్‌చార్జిలకు ఇచ్చామని, ఐదుగురు సభ్యులతో కలిసి కమిటీ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పోల సుధాకర్‌గుప్తా (ఆర్మూర్), మాంకాళి విజయ్‌కుమార్ గుప్తా(నిజామాబాద్), చిదుర మాణిక్యం గుప్తా(నిజామాబాద్, చిదుర ప్రతాప్‌గుప్తా (బోధన్), జవ్వాజి భూమయ్యగుప్తా (భీమ్‌గల్) పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు 'ఆదర్శ' విద్యార్థి

రక్షిత్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

సిరికొండ, ఆగస్టు 5 : రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు సిరికొండ ఆదర్శ పాఠశాల విద్యార్థి జి.రక్షిత్ ఎంపికయ్యాడు. జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో అండర్-14 విభాగంలో 100 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ, 400 మీటర్ల పరుగుపందెంలో తృతీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీడీ కిషన్ తెలిపారు. ఈనెల 7న సరూర్‌నగర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు చెప్పారు. విద్యార్థిని ప్రిన్సిపాల్, సిబ్బంది సోమవారం అభినందించారు.

హామీలను అమలు చేయాలి

కమ్మర్‌పల్లిలో ధర్నా నిర్వహిస్తున్న సీపీఐఎంఎల్ నాయకులు

నందిపేట్‌లో ధర్నా ..

మోర్తాడ్/శక్కర్‌నగర్/నందిపేట్/నవీపేట, ఆగస్టు5: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాలోని పలుచోట్ల తహసీల్ కార్యాలయాల ఎదుట సోమవారం రాలీలు, ధర్నాలు నిర్వహించారు.

కమ్మర్‌పల్లిలో సీపీఐఎంఎల్ నాయకులు సారా సురేశ్, కిషన్, సత్తెక్క, అశోక్, సత్యనారాయణ, గంగాధర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. నందిపేట్ తహసీల్ కార్యాలయం వద్ద సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ నాయకులు గంగాధర్, లత, రోజా, గంగన్న, కుశన్న, రాజలింగం పాల్గొన్నారు. బోధన్‌లో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా)

సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ధర్నా

ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. బీడీ కార్మికులు, మహిళలతో కలిసి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేశ్ మాట్లాడారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పడాల శంకర్, ఇర్షాద్, సీహెచ్ గంగారాం, పి. శంకర్, బి.సాయిలు, పీవోడబ్ల్యూ పట్టణ అధ్యక్షురాలు నాగమణి, బీపాషా బేగం, లక్ష్మీబాయి, బాబుమియా, మోహన్, అరుణ్ యాదవ్, ఎస్‌కే సలీం తదితర బీడీ కార్మికులు, మహిళలు పాల్గొన్నారు. నవీపేట మండల కేంద్రంలో తహసీల్ కార్యాలయం ఎదుట ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మహా ధర్నా చేశారు. ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్, అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ నారాయణకు అందజేశారు. అంతకుముందు మండల కేంద్రంలో ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 2000 వేల మంది బీడీ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వినోద, రేఖ,సాయినాథ్, సాయిలు, హన్మాండ్లు, గుమ్మల గంగాధర్, పొట్టి నడిపి నాగన్న, పార్వతి, రాజేశ్వర్, ఓడ్డేన, నజీర్, గోపాల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ...

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కంఠేశ్వర్,ఆగస్టు 5 : ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పుల బకాయిలు విడుదల చేయాలని పీడీఎస్‌యూ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. కంఠేశ్వర్ బైపాస్ మీదుగా కలెక్టరేట్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.నరేందర్, కర్క గణేశ్ మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టళ్ల మెస్‌చార్జీలు, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థులు, ఫీజులు కట్టలేక వారి తల్లిదండ్రులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులపై కనికరం చూపని సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని ఖండిస్తున్నామని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే, సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

రూ. 4 వేల భృతి ఇవ్వాలని బీడీ కార్మికులు..

డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీడీకార్మికులు, ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ నాయకులు

డిచ్‌పల్లి, ఆగస్టు 5 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమకు రూ.4 వేల జీవనభృతి ఇవ్వాలని బీడీ కార్మికులు డిమాండ్ చేశారు. డిచ్‌పల్లిలో తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గతంలో నెలకు 26 రోజుల పని దొరికేదని, ఇప్పుడు నెలకు 8 నుంచి 12 రోజులు మాత్రమే మాత్రమే దొరుకుతున్నదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా జీవనభృతి ఇవ్వడం లేదని, ఆరు గ్యారెంటీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు.

హామీలను అమలుచేయాలని నాయకులు..

జక్రాన్‌పల్లి తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు

జక్రాన్‌పల్లి, ఆగస్టు 5 : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. జక్రాన్‌పల్లి తహసీల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ డివిజన్ కార్యదర్శి దేవారాం, సబ్‌డివిజన్ కార్యదర్శి కిషన్ మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డులు, షరతులు లేకుండా రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, పక్కా గృహాలు, రైతు భరోసా పథకాలు అమలు చేయాలని, లేకపోతే ప్రజలతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

పింఛన్లు ఇప్పిస్తానంటూ మహిళ లకు మోసం

- ఇద్దరి నుంచి డబ్బులు తీసుకుని పరారైన దుండగుడు

శక్కర్‌నగర్, ఆగస్టు 2: పింఛన్లు ఇప్పిస్తానని చెప్పి ఆసరా పింఛన్లు తీసుకున్న ఇద్దరు మహిళల నుంచి డబ్బులు తీసుకుని పారిపోయిన సంఘటన బోధన్‌లో చోటుచేసుకుంది. సోమవారం శక్కర్‌నగర్‌కు చెందిన వహీదాబీ, ఎం.బాలమ్మకు షర్బతీ కెనాల్ ప్రాంతంలోని ఎస్‌బీఐలో ఒకరు రెండు నెలలకు చెందిన పింఛన్ డబ్బులు, మరొకరు నెలకు చెందిన పింఛన్ డబ్బులు తీసుకుని బ్యాంకు నుంచి బయటికి వచ్చారు. వీరిని గమనించిన ఓ వ్యక్తి మీకు పింఛన్ డబ్బులు ఎన్ని వచ్చాయని ప్రశ్నించాడు.. వీరు రూ. 2016 చొప్పున వచ్చాయని చెప్పడంతో.. పెరిగిన డబ్బులు (రూ.నాలుగు వేలు) ఇవ్వలేదా? అంటూ వారిని ప్రశ్నించాడు. మున్సిపల్ కార్యాలయంలో పెంచిన డబ్బులు ఇస్తున్నారని చెప్పి, ఆటోలో వారిని మున్సిపల్ కార్యాలయం వరకు తెచ్చాడు. వారిని మున్సిపల్ కార్యాలయం ఎదుట తహసీల్ కార్యాలయం వద్ద ఉంచి మీరు తీసుకున్న పాత పింఛన్ డబ్బులు ఇవ్వాలని చెప్పి, వహీదాబీ నుంచి రూ. రెండు వేలు, బాలమ్మ నుంచి రూ. నాలుగు వేలు తీసుకుని కార్యాలయంలోకి వెళ్లాడు. అతను ఎంతసేపటికీ రాకపోవడంతో మహిళలు ఆ ప్రాంతంలో గాలించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ బోధన్ కన్వీనర్ జునేద్ అహ్మద్ ఖలీల్ మహిళలతో మాట్లాడి, వారు మోసపోయినట్లు గుర్తించాడు. తమకు మండుల కోసం తీసుకున్న పింఛన్ డబ్బులు దుండగుడు కాజేశాడని మహిళలు రోధించారు. అనంతరం వారితో బోధన్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయించాడు. మోసానికి పాల్పడిన వ్యక్తిని గుర్తించి చర్యలు చేపట్టాలని జునేద్ అహ్మద్ ఖలీల్ డిమాండ్ చేశారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 5 : మండలంలోని పిప్రి గ్రామంలో జడ్పీహెచ్‌ఎస్‌ను ఆర్డీవో రాజా గౌడ్ సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

హాస్టల్ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం: కలెక్టర్

నందిపేట్, ఆగస్టు 5: అయిలాపూర్ ఎస్సీ హాస్టల్‌కు నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంత్ తెలిపారు. సోమవారం ఆయన ఆ గ్రామంలోని ఎస్సీ హాస్టల్, నందిపేట్‌లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలను తనిఖీ చేశారు. అయిలాపూర్‌లో శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. కస్తూర్బా పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రిన్సిపాల్ శాంతి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి జగన్నాథ్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

పీజీ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

డిచ్‌పల్లి, ఆగస్టు 5 : టీయూ పరిధిలో పీజీ పరీక్షల ఫీజు గడువును పొడిగించినట్లు పరీక్షల నియంత్రణాధికారిణి అరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంసీఏ, ఎంకాం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం, ఏపీఈఈ, ఐఎంబీఏ, ఐపీసీహెచ్, ఎంబీఏ, ఎంసీఏ, ఐఎంబీఏ 2, 8వ రెగ్యులర్, సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలకు ఈ నెల 5వ తేదీ వరకు గడువు ఉండగా.. ఈనెల 12వ తేదీ వరకు పొడిగించామని, రూ. 100 అపరాధ రుసుముతో ఈనెల 14 వరకు చెల్లించవచ్చని తెలిపారు.

సామాజిక న్యాయం కార్యాచరణలో భాగం కావాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ పిలుపు

ఖలీల్‌వాడి, ఆగస్టు 5 : సామాజిక న్యాయం, లౌకిక సంప్రదాయాల పరిరక్షణ కోసం భవిష్యత్తు కార్యాచరణలో భాగం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని కొత్త గంజ్ మర్చంట్ అసోసియేషన్ హాలులో సీపీఐ రాష్ట్ర నాయకుడు కంజర భూమయ్య అధ్యక్షతన రాజకీయ శిక్షణ తరగతులను సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. సంఘటిత ఉద్యమాలు, పోరాటాలకు వామపక్ష పార్టీలతో కలిసి బలమైన వ్యవస్థగా తయారుకావాలని సూచించారు.

ఇంట్లోకి దూసుకువెళ్లిన కారు

వినాయక్‌నగర్,ఆగస్టు 5: జిల్లాకేంద్రంలోని వర్నిరోడ్డు ఏరియాలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో అతివేగంగా వచ్చిన ఓ కారు రోడ్డు పక్కన ఉన్న ఇంటి వైపు దూసుకెళ్లింది. ఈప్రమాదంలో ఇంటి ప్రహరీతోపాటు అక్కడ పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనం ధ్వంసమైంది. రెండోటౌన్ ఎస్సై రాము తెలిపిన వివరాల ప్రకారం.. ఆస్మీకాలనీకి చెందిన రహీమాన్ అనే యువకుడి నాగారంలో ఉండడంతో కారులో వెళ్లిన అతని స్నేహితులు.. అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో తిరిగి వస్తున్నారు. అతివేగంగా వస్తుండగా కారు ముందు టైర్ పగిలిపోవడంతో అదుపుతప్పి వర్ని రోడ్డులోని ఐటీఐ సమీపంలో ఉన్న ఓ ఇంటి ప్రహరీని ఢీకొట్టింది. సమాచారం వచ్చిన వెంటనే తమ పెట్రో కార్, బ్లూ కోర్ట్ సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు కారు నడుపుతున్న మహ్మద్ ఉసైన్ షరీఫ్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

సంక్షిప్తంగా..

- **నేడు బాల్కొండ ఎమ్మెల్యే పర్యటన -** మోర్తాడ్, ఆగస్టు5: బాల్కొండ నియోజకవర్గంలోని పలుమండలాల్లో మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంగళవారం పర్యటించనున్నారు. ఉదయం 9.30 గంటలకు బాల్కొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5.30గంటలకు రాష్ట్రస్థాయి క్యారం పోటీల ముగింపు వేడుకల్లో పాల్గొంటారు.
- **డ్యూయల్ డెస్క్ బెంచీల వితరణ -** డిచ్‌పల్లి, ఆగస్టు 5 : మండలంలోని భిల్లా డిచ్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌కు ప్రముఖ పారిశ్రామికవేత్త దయానంద రెడ్డి 50 డ్యూయల్ డెస్క్ బెంచీలను సోమవారం వితరణ చేశారు. దాతకు హెచ్ఎం సీతయ్య, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.
- **బస్టాండ్ ఆవరణలో సీసీ కెమెరాలు ప్రారంభం -** ఇందల్వాయి, ఆగస్టు 5 : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా.. ఆర్టీసీ డీఎం సచ్చిదానంద, సీఐ మల్లేశ్ సోమవారం ప్రారంభించారు. కెమెరాల ఏర్పాటుకు మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన మురళీగౌడ్ రూ. 20 వేలు విరాళం అందజేయడంపై ఆయనను అభినందించారు. ఎస్సై మనోజ్‌కుమార్, ఇందల్వాయి బస్టాండ్ కంట్రోలర్ దేవీదాసు పాల్గొన్నారు.
- **ఉపాధిహామీ సామాజిక తనిఖీ :** రుద్రూర్- ఆగస్టు 5 : మండలంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ సోమవారం ప్రారంభమైంది. డీఆర్పీ రాజు చిక్కడ్‌పల్లిలో పర్యటించి ఉపాధిహామీ కూలీలో మాట్లాడారు. పని వివరాలతో పాటు చెల్లించిన కూలీ డబ్బుల వివరాలను తెలుసుకున్నారు.
- **అక్రమంగా చదును చేసిన భూమిలో గుంతలు తీసిన అధికారులు-** సిరికొండ, ఆగస్టు 5 : హుస్సేన్‌నగర్ బీట్ పరిధిలో కంపార్ట్‌మెంట్ నంబర్ 401లో ఐదెకరాల్లో లంక తండావాసులు చెట్లను నరికి చదును చేశారని డీర్వో గంగారాం తెలిపారు. ఆ స్థలంలో చెట్లు నాటేందుకు అటవీశాఖ అధికారులు పొక్లెయిన్‌తో సోమవారం గుంతలు తీయించారు. చెట్లను నరికితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
- **ఇసుక డంపులకు వేలం -** పొతంగల్, జూలై 5 : మండలంలోని తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ మల్లయ్య ఆధ్వర్యంలో సీజ్ చేసిన ఇసుక డంపులకు సోమవారం వేలం నిర్వహించారు. హంగర్గఫారానికి చెందిన దయాకర్‌రెడ్డి రూ.6వేలకు దక్కించుకున్నట్లు తహసీల్దార్ తెలిపారు.
- **మొక్కలు నాటిన ఎన్‌సీసీ కెడెట్లు -** డిచ్‌పల్లి, ఆగస్టు 5 : మండలంలోని రాంపూర్ ఉన్నత పాఠశాలలో 'తల్లి పేరుతో ఒక మొక్క' కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ కెడెట్లు సోమవారం మొక్కలు నాటారు. ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ ఖత్రీ, హెచ్ఎం గోవర్ధన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది.
- **జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం-** భీమ్‌గల్, ఆగస్టు 5: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏడేండ్లుగా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ అబ్బా చిరంజీవి ఇటీవల బదిలీపై హైదరాబాద్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న జైపాల్‌రెడ్డి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను సోమవారం ఎన్ఎస్‌యూఐ జిల్లా వైస్‌ప్రెసిడెంట్ సయ్యద్ రహమాన్, సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.
- **హైమాస్ట్‌లైట్ ప్రారంభం-** ముప్కాల్, ఆగస్టు5: నల్లూర్ గ్రామంలో ఎంపీపీ నిధులతో నిర్మించిన హైమాస్ట్ లైట్‌ను సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సామ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, రాజు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.
- **మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం-** మోర్తాడ్/బోధన్ రూరల్ , ఆగస్టు5: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పునివ్వడంపై హర్షంవ్యక్తం చేస్తూ మండల మాదిగ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కమ్మర్‌పల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్, బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ, మందకృష్ణమాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.
- **సృజనాత్మకతపై విద్యార్థులకు శిక్షణ-** ఏర్గట్ల, ఆగస్టు 5: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సృజనాత్మకత సాహిత్య వర్క్‌షాప్‌ను ప్రధానోపాధ్యాయుడు శ్రీకృష్ణ చారి సోమవారం ప్రారంభించారు. తెలుగు పండితుడు, కార్యశాల రిసోర్స్ పర్సన్ ప్రవీణ్ శర్మతో కలిసి ఆయన మాట్లాడారు. గరిపెల్లి ట్రస్ట్, పత్తిపాక ఫౌండేషన్ సంయుక్తంగా ఈ వర్క్‌షాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
- **విద్యార్థులకు అభినందన -** ముప్కాల్/నందిపేట్, ఆగష్టు 5: ఈనెల 3న జిల్లా కేంద్రంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో ముప్కాల్ స్థానిక కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ చూపారని పాఠశాల ఎస్‌వో వినోద సోమవారం తెలిపారు. 400 మీటర్ల రన్నింగ్ పోటీలో యు.వర్ష(ఎనిమిదో తరగతి) పాల్గొని మూడో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. 16 మంది విద్యార్థులు రన్నింగ్ పోటీల్లో ప్రతిభ చూపగా సర్టిఫికెట్స్ వచ్చాయన్నారు. నందిపేట్‌లోని నియో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు సిద్ధునాయక్, శ్రీధిరెడ్డి జిల్లాస్థాయి 100 మీటర్ల పరుగుపందెంలో మూడోస్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

ఇచ్చిన హామీ ఏమైంది?

రెంజల్‌లో కెనరాబ్యాంక్ మేనేజర్‌ను నిలదీసిన రైతులు

రెంజల్, ఆగస్టు 5: మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ మేనేజర్‌ను రుణమాఫీ కాని రైతులు సోమవారం నిలదీశారు. రుణమాఫీకాని వివిధ గ్రామాల రైతులు మూడు రోజుల క్రితం కెనరా బ్యాంక్ ఎదుట ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. హామీ ఇచ్చి మూడు రోజులు గడిచినా ఎలాంటి స్పందన లేకపోవడంతో కెనరా బ్యాంక్ మేనేజర్ నాగ్‌నాథ్ రాథోడ్‌ను కలిసి ప్రశ్నించారు. స్పష్టమైన హామీ ఏమైందని రైతులు తహసీల్దార్‌ను ఫోన్‌లో ప్రశ్నించారు. కలెక్టర్‌కు వివరాలను అందిస్తామని తహసీల్దార్ తెలిపారు. కలెక్టర్ నిర్ణయాన్ని మంగళవారం రైతులకు వెల్లడిస్తామన్నారు.

ఆలయాల్లో 'శ్రావణ' సందడి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 5 : శివకేశవులకు ప్రీతికరమైన శ్రావణ మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ ఆలయాల్లో భక్తుల క్యూ కనిపించింది. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో అన్నదానాలు చేశారు. హైదరాబాద్ రోడ్డులోని మనోకామేశ్వరాలయంలో 200 మంది దంపతులతో అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ ఈవో వేణు తెలిపారు. సిరికొండ మండలంలోని లొంక రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నపూజ చేశారు. బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో ఏకచక్రేశ్వర గోశాల కమిటీ ఆధ్వర్యంలో గోపూజలు ప్రారంభమయ్యాయి. బోధన్ ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్ గోపూజ చేశారు. బోధన్ మండలంలోని చిన్నమావంది మల్లికార్జున స్వామి ఆలయం, ఆర్మూర్ నవనాథ్ సిద్దుల గుట్టపై శివాలయంలో పూజలు నిర్వహించారు.

'స్వచ్ఛదనం - పచ్చదనం'లో భాగస్వాములు కావాలి

కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

అర్గుల్‌లో మొక్క నాటి నీరు పోస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

చంద్రాయన్‌పల్లిలో కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారి అశోక్‌రెడ్డి

కేంద్రీయ విద్యాలయంలో మొక్కనాటి నీరు పోస్తున్న మేయర్ నీతూకిరణ్, మున్సిపల్ కమిషనర్ మకరంద్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 5 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదు రోజుల పాటు నిర్వహించే 'స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటాలని, ఇండ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. జక్రాన్‌పల్లి మండలం అర్గుల్, డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్‌లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అంకిత్ మొక్కలు నాటారు. ఇందల్వాయి మండలంలోని చంద్రాయన్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లిలో ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారి అశోక్‌రెడ్డి మొక్కలు నాటారు. ఎల్లారెడ్డిపల్లిలోని మహిళలతో సమావేశం నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు శ్రమదాన